

# ఏన్సీ సోషల్ ఎలిమెంట్

విమలారామం

రాళ్ళ కంట్రాక్టరు రంగారావుగారి మేడలో అడుగు పెట్టాడు మేస్త్రీ అప్పలస్వామి. (అక్షరాలా) అతను చెప్పులు మెట్లక్రిందనే విడిచి మరీ లోపలికి అడుగు పెట్టాడు.

ఆ మహాభవనం కట్టడంలో ఎంతో మంది తమ రక్తాన్ని ధారపోశారని గుర్తుకు వచ్చి పవిత్రభావంతో పాదచారి కాలేదతను. తన ప్రతిబింబం చక్కగా ఆ పాలరాతిలో చూసుకొని మురిసిపోవటానికి అవి అడ్డు వస్తాయని తీసివేయలేదు.

మకుటంలేని మహారాజు రంగారావుగారి నమ్మినబంటు అయినందుకు అలా చేశాడు. వారి చెప్పులు రాల్చిన ధూళిలో తన అడుగు జాడ పడే భాగ్యానికి పొంగిపోతూ అలా చేశాడు.

సరిగ్గా చూడకముందే ఆ అలికిడికి అలవాటులో పొరపాటున గుర్రుమంది అయ్యగారి 'అల్సేషియన్'. నవ్వుకొని పరిపాటున లోపలికి పోబోయాడు స్వామి. తీరా అది గుర్రుమన్నాక అక్కడే 'టైగర్'తో ఆడుకుంటున్న శ్రీవారి కుమారరత్నం వెంకటరత్నంకి దాన్ని ఉసికొలపటం ముచ్చటయింది.


స్వామి కార్యం సిద్ధిస్తున్నంగా నెరవేర్చింది టైగర్... అప్పలస్వామి కాలి పిక్కల నెత్తురు రెండు చుక్కలు రుచి చూసింది.

ఆ మానవుడు అమాంతం గావుకేక పెట్టాడు. లోపల్నుంచి రంగారావుగారు తాపీగా వచ్చారు. ముద్దుల కుమారుడు నొచ్చుకోకుండా చిన్న కేక పెట్టారు. వెనక్కి తగ్గింది టైగర్. ఆమాత్రంతో బ్రతికి బయటపడ్డాడు అప్పలస్వామి.

"దాన్నేం చేశావేంటి స్వామీ!...... పసివాడూ లేచి నిన్నో పట్టు పట్టింది!" అని ఆయన కులాసాగా నవ్వారు.

తెల్లబోయి, నిలద్రొక్కుకొని, నిజం చెప్పలేక, "హిహిహి" అని ఓ [illegible] నవ్వు నవ్వాడు. పంచె అంచున చెమరుతున్న రక్తాన్ని అయ్యగారికి కనిపించనీయటమే ఓ అపరాధం అన్నట్లు కాళ్ళు దగ్గరగా పెట్టుకుమరీ నిలబడ్డాడు.

"పొద్దున్నే ఇలాగొచ్చావేం?"




"పనివాళ్ళు మొదలుపెట్టటం లేదండి!" తన గాయం సంగతి అప్పుడే మర్చిపోయాడా నిర్భాగ్యుడు.

"ఏం? ఏమొచ్చిందిట?"

"తమకు నిన్న చెప్పాను కదండి— రాములుగాడు కూలి తీసుకోకుండా పోయాడని...."

"అంటే?"

"నరిసిగాడికి కూలి ఇప్పిసేకాని ..."

"....వీడు తీసుకోడన్నమాట! అలా ఇవ్వకపోతే వాళ్ళంతా సమ్మెచేస్తారన్నమాట!

"చిత్తం!"

"చిత్తమేంటయ్యా — నీ పిండాకూడు. పంది వెధవల్ని పదిమందిని కూడగట్టుకు రావటం చేతకాని వాడివి మేస్త్రీ పనేం చేస్తావ్ – ఆడముండలాగ గాజులొత్తాడు కూర్చోరా!"

"చిత్తం....అంతదాకా వస్తుం దనుకోలేదండి!"

"ఏదోటి వెధవపని చేయటం తర్వాత నా మీదపడి ఏడ్వటం."

అప్పలస్వామి తల దించుకున్నాడు.

"మాట్లాడవేం?"

"అదేనండి....నర్సిగాడి కూలి ఇప్పిస్తే కాని వాళ్ళు సమ్మె మానరు....మరి, అలా ఇచ్చేస్తే ఇక మన చెప్పు చేతల్లో ఉండరండి. అదే....అదేనండి నా భయం."

"పోనీలే! ఈమాత్రం తెలివయినా ఏడ్చిందికదా! నువ్వు పోయి ఆ రాములుగాణ్ణి జుట్టట్టుకు లాక్కురా! వాడి డొక్క చీల్చి డోలెలా కడతానో చూద్దుగాని...."

అప్పలస్వామి వెళ్ళిపోయాడు.

"టైగర్"తో మాస్టర్ వెంకట్ ఇంకా అక్కడే ఆడుకుంటూ కూర్చున్నాడు.

ఏదో ఆలోచనల్లో మునిగి ఉన్నారు రంగారావుగారు.

గుమాస్తా గుర్నాథం లోపలికి వచ్చాడు "అయ్యగారూ!"

"ఏం? నీకేం కావాలేం?"

'అయ్యగారు మూడ్‌లో లేరు. అయినా చెప్పక తప్పదు' అనుకుంటూ....ఇన్కమ్‌టేక్సు ఇనస్పెక్టరుగారొచ్చారండి."

"వచ్చాడా? తెల్లారితేచాలు రాబందుల్లాగ సిద్ధం....సరే లోపలి కేడవమను"

మరో అరగం[illegible]పోయాక గుర్నాధాన్ని లోపలికి పిలిచారు.రంగారావుగారు అక్కడే సోఫాలో కూర్చొని కులుకుతో మెలికలు తిరిగిపోతున్నాడు ఇన్కమ్‌టేక్సు ఇన్‌స్పెక్టర్.

"ఇనస్పెక్టుగారి గృహప్రవేశం దగ్గర్లోనే ఉందిటయ్యా గుర్నాధం!" అని నవ్వారు రంగారావుగారు తమ కలవాటయిన హై క్లాసులో.

"మనమంతా సంతోషించాల్సిన సంగతే కదండి!" గుర్నాధమూ నవ్వాడు తనకు తగిన - లో క్లాసులో.

"పనికి ఓ ఇర్వయి సిమెంటు బస్తాలు తక్కువయ్యాయిట! మరి మన గోడౌన్‌కి కబురంపి వెంటనే ఏర్పాటుచెయ్యి........ ఇదిగో, మళ్ళీ వారేం ఇబ్బందిపడతారు కాని మన లారీలోనే అక్కడికి పంపించు...."

"చిత్తం!" గుర్నాధం వెళ్ళిపోయాడు.

"ఇనస్పెక్టుగారూ! మరి మా గుర్నాధం టేక్సు రిటర్న్సు అదీ సిద్ధంగా ఉంచాట్ట. ఆ కాగితాలో సారి...."

"అదంతా నేను చూస్కుంటానుకదా! మీ కెందుకు శ్రమ!"

"క్రొత్తసరుకొచ్చింది కొంచెం రుచి చూస్తారేంటి?" అల్మారాలోని "వేట్ సిక్స్టీ నైన్" బాటిలు తీస్తూ కవ్వింపుగా నవ్వారు రంగారావుగారు.

"అబ్బెబ్బే, ప్రొద్దున్నే.... ఎప్పుడూ ముట్టలేదండి."

"ఎప్పుడూ ముట్టకపోతే — ఇప్పుడు ముట్టండి.హుషారుగా ఉండాలంటేగంటకో గ్లాసెడయినా పట్టించాలి సార్! ఊఁ! మరి కానివ్వండి...."

ఎదురుగా మధువు కనిపించేసరికి నాలుక పీకింది ఇ. ఇ. గారికి. "ఆ! ఆఁ! చాలండి ఇంక పొయ్యకండి."

మరి కాసేపటికి గుర్నాధం మళ్ళీ లోపలికి వచ్చాడు. "ఏర్పాటు చేశానండి."

"ఇంకేమన్నా కావాలంటారా! చెప్పండి సార్ .... మొహమాటపడకండి. మీరు ఊ అంటే చాలు చిటికలో అరేంజ్ చేస్తాడు మా గుర్నాధం...."

"అబ్బే, ఇప్పుడేం వద్దులెండి."

"ఆయన ఏం కావాలన్నా కాస్త కనిపెట్టి చూడవయ్యా గుర్నాధం!" కనుబొమ ఎగరేశారు రంగారావుగారు.

"చిత్తం."

చిత్తగించమంటూ ఫోన్ మ్రోగింది. గుర్నాధం రిసీవరు ఎత్తాడు. ఓ క్షణం అవతలి కంఠం ఆలకించి, "అయ్యగారూ! ఇన్స్పెక్టుగారండి." అన్నాడు.

ఇ. ఇ. గారి ముఖం వెలవెలబోయింది.

రంగారావుగారు నవ్వుతూ పైకి లేచారు" ఓర్నీ అసాధ్యం కూల....ఎవరయ్యా ఆ ఇన్స్పెక్టు?"

"అదే....అదేనండి. ఎస్సయిగారండి."

"అలా చెప్పుమరి" అని రంగారావుగారు నవ్వారు.

ఇ.ఇ.గారూ నవ్వు తెచ్చిపెట్టుకున్నారు.

రెండు నిమిషాలు ఫోన్‌లో మాట్లాడి వచ్చారు రంగారావుగారు.

"మొన్న మన లారీని డి. ఎస్. పి. పట్టుకున్నాట్టగా!"

"అవునండి మస్తాను చెప్పాడండి. మనదని తెలియక పట్టుకున్నార్టండి. తర్వాత ఎస్సయిగారొచ్చి చెప్పాక వదిలిపెట్టేస్తార్టండి. ఇంక మీదాకా విషయం రావటం ఎందుకని .."

"సర్లె, ఇప్పుడెస్సయి వస్తాడుకాని, నిన్న రాత్రి తెచ్చిన మామిడిపళ్ళ బుట్ట జీపులో పెట్టించు."

"చిత్తం.." గుర్నాధం వెళ్ళిపోయాడు.

"ఏంటి ఇనస్పెక్టుగారూ! అలా చూస్తూ కూర్చున్నారేంటి? గ్లాసులు గిలగిల లాడుతున్నాయ్!"

ఇ. ఇ. గారు వికవిక నవ్వాడు మరో గ్లాసు అందుకుంటూ.

అప్పలస్వామి లోపలకి రానా మాన్నా అన్నట్టు గుమ్మంలోనే నిలబడ్డాడు.

"ఏం స్వామీ! రాములుగాణ్ణి తోలు కొచ్చావా?"

"చిత్తం!"

రంగారావుగారి ముఖం జేవురించిలది.

అంతవరకు గొంతులో జారిన ద్రవం కన్నుల్లో కెంపురంగు చిందించిందని ఇ. ఇ. గారనుకున్నారు. రాములు రావటంతో కోపంతో కళ్ళెర్రబడ్డాయని అప్పల స్వామి అనుకున్నాడు.

రాముల్ని లోపలికి 'తోలుకు' వచ్చాడు అప్పలస్వామి!

కన్నతల్లి శవాన్ని తగలబెట్టటానికి కట్టెలు కొనలేక అంతకుముందే పూడ్చి పెట్టివచ్చిన దిక్కుమాలిన కొడుకులా ఉన్నాడు రాములు!

డాక్టరు రాసిచ్చిన మందులు కొనలేక సీసాలో రంగునీళ్ళు పోసి రోగిష్టి పెళ్ళానికి అదే మందని చెప్పటానికి వచ్చిన దౌర్భాగ్యపు మొగుడిలా ఉన్నాడు రాములు!

ఎలా బ్రతకాలో తెలియక - మరెంతో మంది ఎలా బ్రతుకుతున్నారో తెల్సుకో లేక - ఎలాగోలా బ్రతికేస్తూ ఏ పూట కాపూట ప్రాణాలు మిగుల్చుకుంటున్న ఈ గడ్డమీది చాలామంది దరిద్రులకి ప్రతినిధిలా ఉన్నాడు రాములు!

## గాథావళి :

### ఫోర్డ్ సమయస్ఫూర్తి

ఫోర్డ్ దంపతుల పదవ వివాహ వార్షికోత్సవ సందర్భంలో హెన్రీ అనే ఒక పత్రికా విలేకరి ఫోర్డ్‌ను ఇలా అడిగాడు : "మీ దాంపత్య జీవితం ఇంత ఆనందదాయకంగా ఉన్నందుకు కారణమేమిటో నేను తెలిసికోవచ్చునాండీ?"

దానికి ఫోర్డ్ ఇచ్చిన సమాధానమిది : "ఏమీ లేదు. కార్ల తయారీలో నేను అనుసరిస్తున్న పద్ధతే.... అంతే, ఎప్పుడూ ఒకే మోడల్‌ను అంటిపెట్టుకొని ఉండటం .... అంతే."

తలశిల ఉదయభాస్కర్

లోపలికి అడుగు పెట్టాడో లేదో సోఫా లోంచి స్ప్రింగులా లేచి ఊచి పుచ్చుకొని వాడి లెంపలు వాయగొట్టారు రంగారావు గారు.

బొత్తిగా కందనేది లేని రాములు చెక్కిళ్ళు పొంగలేక పోయాయి - ఎక్కడో ఉన్నానంటూ పెదవుల కొసల్లో తొంగి చూసిందో రక్తపు చుక్క!

(పాపం!) చేతులు నొప్పెట్టి వెనక్కి తగ్గిపోయారు రంగారావుగారు.

కిక్కురుమనలేదు రాములు.

అయ్యగారి చేతికి నెప్పెట్టిందేమో అని విలవిలలాడిపోయారు నమ్మినబంట్లు.

"..ఎందుకొట్టానో తెల్సురా ఏబ్రాసి లంజకొడ్కా!" అని హుంకరించారు దొర వారు. వెలతెలబోతూ చూశాడు రాములు.

"తెలియదురా, ఎందుక్కొ తెలుస్తుంది? ఈమధ్య నాల్గు మెతుకులు దొరుకుతున్నాయిగా! ఒళ్ళు కొవ్వెక్కిపోయిందిరా. అందుకనే నీకీ బుద్ధిపుట్టిందిరా! ఒళ్ళు



దేవి పిల్సు REGD.

వాడండి ముఖ్యంగా అలస్యమైన, క్రమముగాకాక పోయిన బాధతో కూడిన లేక ఆగిపోయినబహిష్టుకు

SEALED PACKING 12 & 14 TABLETS AVAILABLE AT ALL CHEMISTS

Mfrs: SEENU & CO. MADRAS-21



## కాయకల్ప చికిత్స

3 లేక 4 మాసములలో ఈ చికిత్సవలన అకాలములో నెరసిన తల వెంట్రుకలు నల్లబడును. జుట్టు రాలిపోవుట ఆగిపోయి దట్టముగా వెంట్రుకలు మొలచును. ఎన్ని సంవత్సరముల నుండి ఉన్న చత్వారమైనను తొలగిపోయి, కండ్లజోడుతో నిమిత్తము లేకుండా మంచి చూపు కలుగును. కదలిపోయిన పండ్లన్నియు బిగిసిపోవును.

వివరములు కోరువారు పోస్టు ఖర్చులకు 3 రూపాయలు యం. ఓ. పంపవలయును.

ఇట్లు,
వివేకానంద
కార్యదర్శి,
శ్రీ యోగాశ్రమమ్
పెదవాల్తేరు P. O.
విశాఖపట్టణము - 3


పొగరు తగ్గితేకాని నెత్తికెక్కిన కళ్ళు క్రిందికి దిగిరావురా వెధవ లంజకొడ్కా."

"తమరేం చెపితే ఆ పనల్లా చేశాను దొరా!"

"నోర్మూయ్యరా దరిద్రపు లంజకొడ్కా! నిన్ను పన్జేయద్దని చెప్పానుట్రా! నిన్ను సమ్మెల్జేయించమని చెప్పానుట్రా! మళ్ళీ నోరెత్తావంటే నీ డొక్క చీల్చి డోలు కడ్తాన్రా వెధవముండాకొడ్కా!" అంటూ మళ్ళీ పైకి లేచారు రంగారావుగారు. ఈ సారి ఆయన చేయి చేసుకోలేదు.

కోపంతో గజగజ వణికిపోతూ టైగర్‌ని పిలిచారు.... ఆర్డర్లు జారీచేశారు.

దానికి ఒక్కరోజు ట్రయినింగా మరి! టైగర్ టక్కున రాములు మీదకి లంఘించింది. కోరపళ్ళతో.. కాలిగోళ్ళతో వాడి చిరుగులగుడ్డల్ని మరింత చింపి పోగులు పెట్టింది. చిరగటానికాపైన గుడ్డలు లేక చర్మమే చిట్లిపోయింది. ఆ పగుళ్ళనుంచి మాంసం, నెత్తురూ ఇంకా మిగిలి ఉన్నామంటూ పైకి వెళ్ళుకు వచ్చాయి.

ఆ చిత్రవధకి తట్టుకోలేక గిలగిల కొట్టుకున్నాడు రాములు. హృదయ విదారకంగా చావుకేకలు పెట్టాడు రాములు. టైగర్‌ని త్రోయబోయి చేతుల్ని మరింత గాయాలకు గురిచేసుకున్నాడు రాములు!

టిక్కట్టు లేకుండా రంగారావుగారు "అరేంజ్" చేసిన "థ్రిల్లింగ్ డాక్యుమెంటరీ"ని చూస్తున్నాడు ఇన్కమ్‌టేక్సు ఇనస్పెక్టరు!... ఇలాంటివి చూడ్డం తమకి క్రొత్తేమిటన్నట్టు తాపీగా నిలబడ్డారు తాబేదార్లు!

ఎక్కడినుంచో మాస్టర్ వెంకట్ పరిగెత్తుకు వచ్చాడు. టైగర్‌నో కేకపెట్టి పిలుచుకు వెళ్ళిపోయాడు.

అలా చెయ్యమని ఆ కుట్టాడి కెవరూ చెప్పలేదు .... మనిషిని మనిషిగా ప్రవర్తించమని చెప్పటానికి మరో మనిషి అవసరంలేదు!........అమానుషంగా ప్రవర్తించటానికే మనుషులు కష్టపడి నేర్చుకుంటారు!

రాములు రక్తం చిందినచోట పాలతాతి నేలమీద పారాణికాళ్ళతో ఎవరో నర్తించినట్లుంది. ఆ చక్కని చోటంతా ఖరాబయి పోయినందుకు ఎంతో నొచ్చుకున్నాడు అప్పలస్వామి - పని మనిషిని పిలిచి శుభ్రం చేయించాడు.

తన్నాపూట కుక్క కఱిచిందన్న బాధ అతనికిప్పుడు లేదు. మరో మనిషి రక్తం మరి పదింతలు ఆ కుక్క రుచి చూసిందన్న సంతృప్తిని అతనిప్పుడు అనుభవిస్తున్నాడు. గాయాల బాధకి తట్టుకోలేక రాములు నేలమీద కూలబడి ఉన్నా తను నిలబడగల్గినందుకు స్వామికి మహాఁ హుషారుగా వుంది!

టైగర్ పని పూర్తిచేయకుండానే వెళ్ళిపోయిందని రంగారావుగారు దిగాలు పడ్డారనుకున్నాడో ఏమో - "ఎస్సయిగారొస్తున్నారుగా! ఆయన కప్పచెబుదాం లెండి...." అన్నాడు ఇ. ఇ. గారు సానుభూతిగా.

ఆ వెంటనే, "అసలేం చేశాడండి?" అని అడిగాడు కుతూహలాన్ని ఆపుకోలేక.

"వీడండి.. ఈ పుండాకోరు ముండా కొడుకు - అలా ఏబ్రాసి వెధవలా కనపడుతున్నాడా, గుండెల్తీసినబంటు. మీరుకన్ను మూస్తెరిచే లోపల మీ యావిడ మెళ్ళో పుస్తెల్తెంపుకు పోయేరకం."

"అప్పటికీ చదువుకున్నవాడికి రాళ్ళు కొట్టే పనిప్పించకండి దొరగారూ అని నేనాయేళే చెప్పినానండి" అన్నాడు అప్పలస్వామి ఆ మంటలో మరో పుల్ల ఎగసన తోస్తూ.

"ఆఁ! వీడు చదువుకున్నాడా ?"- 'ఏమిటీ వీడు ఖూనీ చేశాడా?'అన్నంతలా ఆశ్చర్యపోయాడు ఇ. ఇ. గారు.

"అవును. చదువుతున్న వెధవ్విరా- సువ్వీపనికి పనికిరావురా అని అప్పుడే చెప్పాను. బాబు దిక్కుమాలిన చావు చచ్చాడు- అన్నాడు. అమ్మ అంట్లు తోమి బ్రతుకుతోందన్నాడు. చెల్లెలు పిటపిటలాడుతూ పెళ్ళికి తయారై కూర్చుందన్నాడు. తనేమో గతిలేక చదువు మానుకున్నానన్నాడు. చదివిన్దానికి ఎవ్వరూ ఉద్యోగాలివ్వటం లేదన్నాడు. రిక్షా తొక్కితే క్షయరోగం ముదిరి చస్తావని డాక్టరు చెప్పాడన్నాడు.... ఇన్ని చెప్పాక ఏదోటి పనిప్పించండని కాళ్ళా వేళ్ళా పడ్డాడు. మనసొప్పక మా రాళ్ళ అడితిలో చేర్రా అన్నా. అదే నే చేసిన పొరపాటు"

"ఇప్పుడేం చేశాడు?" ఆ డేంజరస్ ఫెలో గురించి తెల్సుకోవాలన్న ఆతృత నాపుకోలేకపోయాడు ఇ. ఇ. గారు.

"ఏం చేశాడో వాడినే అడగండి....... చెప్పరా వెధవా!" హూంకరించారు దొరగారు.

"చేసిన తప్పొప్పుకొని దొరగారి కాళ్ళ మీద పడరా! బ్రతికి పోతావ్...." అని ఓ ఉచిత సలహా పారేశాడు ఇ. ఇ. గారు.

పోయిన ఊపిరి నెలాగో వెనక్కిలాగి తెచ్చుకున్నాడు రాములు. "నేనెప్పుడూ చెప్పకుండా పనికి నాగా పెట్టలేదండయ్యా! ఇచ్చిన పని ఏ పూట కాపూట చేస్తూనే ఉన్నానండి. అయ్యగారేం చెపితే అదల్లా చేశానండి బాబూ!"

"నాల్గు మాటలకే ఆయాసపడిపోయే

ఈ మనిషి రాళ్ళెలా కొడుతున్నాడు చెప్మా!" అని అనుకొని – చటుక్కున అటువంటి ఆలోచనలు ఒంటికి మంచిది కాదని సోఫాలో సర్దుకున్నాడు ఇ. ఇ. గారు.

"నిన్నయ్యగారు చెప్పమన్నది ఇన్నాళ్ళ పనిగురించి కాదురా! నిన్న చేసిన పని గురించి...." అని వివరం చెప్పాడు అప్పలస్వామి.

"నా పని నేను చేశాను దొరా!"

"నర్సిగాడి పని నువ్వెందుకు చేశావ్?

"ఏమిటీ? ఇద్దరి పని వీ డొక్కడూ చేశాడా?" — "నడిరోడ్డుమీద ఆడదాని చెంగట్టుకు లాగాడా?" అన్నట్లు ఆశ్చర్యపోయాడు ఇ. ఇ. గారు.

"పైకి కర్రటాడలా కనిపిస్తున్నాడు కాని, వీడు ముగ్గురిపనిచేయగల్డుసార్!" అన్నాడు అంతరాత్మ నెప్పుడో చంపుకున్న అప్పలస్వామి.

"నేను చేస్తేనేం-నరిసిగాడు చేస్తేనేం-మీరిచ్చిన పని పూర్తయిందికదా బాబూ" రాములు కంఠం మొదటిసారి క్రొత్తగా వినిపించింది వాళ్ళకి. ఎందుకో వాళ్ళంతా కంగారుపడ్డారు. ఎవరికి వారు మరొకరు గుర్తించేస్తారేమోనని గబగబ సర్దుకున్నారు.

"నర్సిగాడి పని నువ్వెందుకు చేశావురా వెధవా!" కాలితో తన్నబోయి (మడమ విరుగుతుందనే భయమేసిందో ఏమో) వెనక్కి తగ్గిపోయారు రంగారావుగారు.

"ఆడిక్కి జరమొచ్చింది దొరా! మున లాడు కూలొరికితే కాని గంజినీళ్ళారకవు. ఆ మాత్రమేనా తాగకపోతే మర్నాడిక పనికి రాలేడు. అందుకనే ఆడికి పన్జేసి పెట్టాను దొరా."

"వాడెలా చస్తే నీ కెందుకురా - నీపని నువ్వు చేసుక్కావక. పోనీ. చేసి చచ్చావే అనుకో నీ కూలి నువ్వు తీసుక్కోక, వాడి కూలి ఇవ్వలేదని పేచీ ఎందుకు?"

రాములు తెల్లబోయాడు." అదేంటి దొరా! వాడి కూలి ముట్టాలనేకదా ఆడి పని నేన్జేసింది!"

"రేపు నల్గురి పన్జేసి వాళ్ళ కూలి దా కూలిప్పించ మంటావ్ – ఇలా నీ ఇష్టం వచ్చినట్టు చేయడానికి ఇదేమన్నా నీ సొంత సావిడి అనుకున్నావా?" తానన్న మాటలు ఎంత అసకతపగ్గా ఉన్నాయో తనకే అర్థమయిందేమో - ఆ ఇబ్బంది నుంచి తప్పించుకోటానికని అటు యిటూ చూసి పెడిపెడీ నవ్వేశారు రంగారావుగారు....చూడండీ! వీడూ, ఇలాంటి వెధవ లుంటే ఇంక కూలాళ్ళు బాగుపడతారంటారా? ఇలా ముగ్గురు నల్గురు పని ఒక్కడు చేసుక్కుపోతే వాళ్ళంతా సోమరిపోతులయిపోరూ!"

"ఒకవేళ వాడెక్కడయినా మరో కూలికి పోయాడేమో!" అని పకపక నవ్వే వాడు ఇ. ఇ. గారు తన తెలివితేటలకి తానే మురిసిపోతూ.

చెంపదెబ్బ తిన్నప్పుడూ - ఫైగర్ చిత్రవధ చేసినప్పుడూ రాని కన్నీళ్ళు ఇప్పుడు రాముడు కనుకొలకుల్లో వుబికి వచ్చాయి. తుడుచుకోటానికి చేతి (వేళ్ళ) తప్ప – చేతికందే చొక్కా గుడ్డయినా షాడొంటిమీద మిగల్లేదు. "...నర్సిగాడు జొరంతో వాళ్ళ పక్కనే పడున్నాడో – మరో కూలికెళ్ళాడో అప్పలస్వామి గార్నే అడగండి బాబూ!"


అప్పలస్వామి మాట్లాడలేదు. అలాంటి "క్వారీస్"ని "క్లియర్" చేయటానికి అతనికి అయ్యగార్నుంచి "ఆర్డరు" లేదు.

"... మా పాట్లేవో మేం పడ్తాం. మీపని మీకు జర్గింది. కూలిప్పించండి- అన్నాను. అది తప్పంటారా బాబూ! నర్సిగాడు పని చేయలేదు కన్క వాడికూలివ్వ నన్నారు అప్పలస్వామిగారు. పోనీ. నేన్జేసిందానికి నాకివ్వండన్నా. రెండుకూలి ఇవ్వడానికి డబ్బులు పోసుకొస్తారా నన్నారు.... అదయినా నా కోసం నేనడగలే దొరా! రోటి వాడు తిండిలేక చచ్చిపోతున్నాడని ఇవ్వమన్నా. అదికూడా ఊరికేరాదు...... వాడి కూలిపని నేన్జేసి. ఇదంతా నా తప్పేనంటారా! పోనీ, ఈసారిక్కి క్షమించండి. వాడి కూలి వాడి కిప్పించెయ్యండి. ఇంకెప్పుడూ మీరు చెప్పకుండా ఎవడిక్కి పన్జేసి పెట్టను.... ఇంత చెప్పినా ఆ అయ్య ఒప్పుకోలేదు...."

"కండరాల నొప్పులు క్రికెట్ ఆటగాళ్ళకు వృత్తిలో వచ్చే ఇబ్బంది," అంటారు క్లయివ్ లాయిడ్.


"నేను అయొడెక్స్ వాడి నా శరీరాన్ని బహ్మాండమైన స్థితిలో చురుకుగా ఉంచుకుంటాను."

బాధ నివారణ కోసం అయొడెక్స్ రుద్దటం అవసరం




అయొడెక్స్ మిమ్మల్ని మళ్ళీ చురుకుగా పనిచేసేలా చేస్తుంది

లింటాస్-IODEX.6-75 TL




...."ఒప్పుకోపోతే .... సమ్మె చేయిత్తావా?" అప్పలస్వామి గురగురా గొంతు చించుకున్నాడు,

"రెండు కూలీలు ముడితేకాని మనం పని చెయ్యద్దురా అని మాలో ఎవళ్ళో అన్నారు. వాళ్ళని సమ్మె చేయమని నేనుసికొల్పలేద్దొరా. వాళ్ళే చేస్తున్నారు. నా కోసం కడ్పులు కొల్చుకోటానికూడా సిద్ధమవుతున్నారు. మేం కూళ్లేసి బతికే వాళ్ళం. రెక్కాడితే గాని డొక్కాడని మామూలు మనుషులం బాబూ! ఒకటి చెప్పి ఇంకోటి చేసే దొంగ మనుషులం కాదు. ఒకళ్ళమీదకి ఇద్దరి పని తోసేసి మరో చోటుకి కూలికి పోయే కుళ్ళుమోతు మనుషులంకాదు. రాళ్ళు కొట్టే మనుషులక్కూ రాళ్ళలాంటి మనసులుంటాయనుకుంటున్నారా బాబూ!"

"ఆర్నీ! పెద్దంతరం, చిన్నంతరం లేకుండా ఎంతెంత మాటలంటున్నాడు?" అన్నాడు అప్పలస్వామి జావకారిపోతూ.

"వీడొట్టి ఏన్టీ సోషల్ ఎలిమెంట్‌లా ఉన్నాడే!" అన్నాడు ఇ. ఇ. గారు ఏదో గొప్ప సంగతి కనిపెట్టిన సైంటిస్టులాగ ముఖం పెట్టి.

"ఎవడండీ వాడు- ఏన్టీ సోషల్ ఎలిమెంటంటున్నారు?" అంటూ బూట్లు టకటక లాడించుకుంటూ అప్పుడే లోపలికి వచ్చాడు ఎస్పయిగారు.

"ఇంకెవరు? త్రాష్టంలా నిలబడాడు వాడే!" అన్నారు రంగారావుగారు.

"ఏరా?....ఎప్పుడూ జైలు ముఖం చూసినట్లులేదే! చూడాలని సర్దాగాఉందిట్రా వెధవకొడ్కా!"

ఏం చేశావని అడగలేదు. వాడేం చేశాడో అక్కడివాళ్ళు చెప్పలేదు. పెద్దలు వారు. వారు చెప్పిందే తీర్పు. వారు చెప్పింది వేదం.... శిక్ష అమలుజరిపాడు ఎస్పయిదొర ....బూటుకాలితో రాములు డొక్కలో ఒక్కతాపు తన్నాడు ఆ మహారాజు. చాపచుట్టగా క్రింద పడిపోయాడు రాములు. మరి తలెత్తలేకుండా వాడి మాడు మీద తన లాఠీని టకటక లాడించాడు "కెరీర్"లో ఎక్సెలెంట్ రికార్డు సంపాదించుకున్న - నేడో రేపో ప్రొమోషన్ రానున్న ఎస్పయిగారు!

తర్వాత్తర్వాత....

అంచెలంచెలమీద రాములు ఘోర హింసాకాండకు గురి అయినాక.... వాడి గాయాలనుంచి కారిన నెత్తురు చూసి దొరగారు కళ్ళు చల్లబర్చుకున్నాక జీపులో ఒకవేపు మామిడిపళ్ళ బుట్ట, మరోవైపు శవంలాంటి రాములు శరీరాన్ని వేసుకొని ఎస్పయిగారు వెళ్ళిపోయాక....

దొరగారి భవనంలో "గ్రాండ్ పార్టీ" ముగించి పూర్తి కాబోతున్న తన క్రొత్త ఇంటివైపు ఇ. ఇ. గారు హుషారుగా బయలుదేరాక....

సగం నిద్రావస్థలోను— మరిసగం మెలుకువగాను ఉన్న శ్రీహరి దగ్గరకి 'టైగర్'ని తీసుకొని వచ్చాడు మాస్టర్ వెంకట్!

"నాన్నా!"

"ఏమిటి బాబూ!"

"రాములు చేసిందాంట్లో తప్పేముంది?"

తలమీద పిడుగులు పడినట్లు – తన పాలరాతిమేడ ఉన్నపళంగా కూలిపోయినట్లు – తన ఆస్తంతా దొంగల పాలయినట్లు – ఆఖరి కొమాట అన్న కన్న కొడుకు కళ్ళముందరే ఉన్నపాటున చచ్చిపోయినట్లు – గజగజ వణికిపోయారు రంగారావుగారు!

తండ్రి అలా ఎందుకు కొయ్యబారిపోయాడో అర్థంకాక తిరిగి తన సందేహం వెలిబుచ్చాడు మాస్టర్ వెంకట్. "....నా ఫ్రెండు చేతికి దెబ్బతగిలితే వాడి పుస్తకాలు నేనావేళ ఇంటిదాకా తెచ్చిపెట్టలేదా? అలాగే నర్సిగాడికి ఒంట్లో బాగుండకపోతే వాడి పని చేసిపెట్టాడు రాములు. అందులో తప్పేముంది నాన్నా!"

అప్పుడే గుమ్మంలో అడుగు పెట్టిన గుర్నాధం ఆ మాటలు విని అక్కడికక్కడే శవంలా అయిపోయాడు.

"కొంప మునిగిపోతుంటే ఇంకా అలా స్తంభంలా నిలబడ్డావేంటయ్యా! వెళ్ళి అమ్మగార్ని పిల్చుకురా...."

అయ్యగారి అరుపులకి పోయిన ప్రాణం తిరిగి తెచ్చుకొని వాయువేగంతో వెళ్ళి అమ్మగార్ని పిల్చుకువచ్చాడు గుర్నాధం.

వంట మనిషిని పిల్చి వెంకటరత్నంకి భోజనం పెట్టమని పురమాయించి, తాత్కాలికంగా ఎదలో ముల్లుని ఎలాగో తొలగించుకున్నారు రంగారావుగారు.

"....మీ సుపుత్రుని వెంటనే హైద్రాబాదు పంపించెయ్యాలనుకుంటున్నాను."

అణు బాంబులాంటి ఈ హఠాత్పరిణామానికి ఆమె కళవళపడింది.

"ఎందుకు?"

"వాణ్ణి వెంటనే పబ్లిక్ స్కూల్లో చేర్పిస్తాను. అక్కడే హాస్టల్‌లోఉండి చదువుకుంటాడు. ఎన్నివేలు ఖర్చయినా ఫర్వాలేదు. కాని ఇక్కడుంటే మాత్రం చెడిపోతాడు. ఇలాంటి బుద్ధులు మన ఇంటా వంటా ఎక్కడయినా వున్నాయా? ఇలా జరగటానికి వీల్లేదు. రాములుగాడి లాంటి వాళ్ళమీద జాలిపడే పాడు బుద్ధి వాడికిప్పుడే పుట్టిందంటే – మైగాడ్— నీ కొడుకు నీ కళ్ళముందరే బికారి వెధవయిపోతాడు. వాడూ ఆ దౌర్భాగ్యపు వెధవలతో జమ అయిపోతాడు. వెళ్ళు వెంటనే వాడి బట్టలూ అవీ సర్దు. ఈవేళే వాడి ప్రయాణం. తెల్లారితే వాడి నీడుకూడా వుంచకూడదు.... వెళ్ళు వెళ్ళు. త్వరగా, త్వరగా...."

దొరసాని మేడమీదకి పరిగెత్తింది.

★

మర్యాద చూపండి :
మన్నన పొందండి